# మహాకవి శ్రీశ్రీ (సిరి కథ)




ముత్తేవి రవీంద్రనాథ్

# **మహాకవి శ్రీశ్రీ** (సిరి కథ)

ముత్తేవి రవీంద్రనాథ్

# మహాకవి శ్రీశ్రీ (సిరికథ)

**ప్రార్థన**

మాతా నీకిదె వందనం
ఆంధ్ర మాతా నీకిదె వందనం...

వేదకాలమున నంధ్రదేశమని - పాడిపంటలకు కొదువలేదనీ
వేనోళ్లను కొనియాడబడ్డదీ - అన్నపూర్ణగా వాసికెక్కినది... మాతా॥

శ్రీకాకుళమున, ధాన్యకటకమున - శాతవాహనులు రాజ్యంచేసీ
బౌద్ధ ధర్మమును వ్యాప్తిజేసిరీ - విదేశముల వాణిజ్యం చేసిరి... మాతా॥

ఇక్ష్వాకులు నాగార్జునగిరిలో - ధరణి సుభిక్షముగాగ ఏలిరి
పల్లవాది పలురాజవంశములు - ఆంధ్రభూమి పులకింపజేసిరి... మాతా॥

రాజమహేంద్రిని కేంద్రంజేసి - రాజ్యమేలిన వేంగి ప్రభువులు
ఆంధ్రభారతికి అనుఁగు బిడ్డలై - భాషాపోషణ చేశారూ... మాతా॥

ఓరుగల్లులో కాకతీయులు - ఆంధ్రజాతికే తలమానికమై
తెలుగు బావుటా ఎత్తారూ - తెలుగు సంస్కృతిని నిలిపారూ... మాతా॥

రెడ్డిరాజులు కొండవీటిలో - రేకపల్లిఁముసునూరి కాపయ
తెలుగు భారతికి పట్టంకట్టి - భాషా సేవలు చేశారూ... మాతా॥

హంపినేలిన ఆంధ్రభోజుడు - కవిపోషణకే కొత్తభాష్యమై
హవణించాడల భువన విజయమున - దిగ్దంతుల చిరకీర్తినందగా... మాతా॥

తంజాపురిలో, కాంచీపురిలో - మధురలోన మరి మాదరాసులో
తెలుగు సంస్కృతీ వెల్లివిరిసెనూ - తెలుగు వెలుగులూ తేజరిల్లెనూ... మాతా॥

**సోదరీసోదరులారా!**

అటువంటిది మన తెలుగువారి కీర్తి ! మరి నేడెలా వుందయ్యా మన తెలుగు దుస్థితి !!

ఇద్దరు తెలుగువాళ్ళు కలిస్తే – వాళ్ళు ఆంగ్లభాషలో మాట్లాడుకుంటారని నానుడి. అదేమో కానీ, నేటితరం తెలుగువాడు మాత్రం ఆంగ్లపదం వాడకుండా ఒక్క తెలుగు వాక్యమైనా పలకలేడంటే మాత్రం అసత్యం కాదు.

నేటితరం కుర్రాళ్ళు నలుగురిలో తెలుగులో మాట్లాడడానికి సిగ్గుపడుతున్నారు. తెలుగు మాట్లాడడం సరిగా రాదని చెప్పుకోవడం ఆధునికతకు కొలబద్ద అయిపోయింది.

సరిగ్గా ఇటువంటి వారిని గురించే తెలంగాణ ప్రజాకవి కాళోజీ నారాయణరావుగారేమన్నారో చూడండి –

**" తెలుగు వాడవురోరి తెలుగు మాట్లాడుటకు**
**సంకోచపడెదవు సంగతేమిటిరా ?**
**అన్యభాషలు నేర్చి ఆంధ్రంబు రాదనుచు**
**సకిలించు ఆంధ్రుడా చావవేటికిరా? "**

మహారాష్ట్ర నుండి వలసవచ్చి, వరంగల్‌లో స్థిరపడిన కుటుంబంలో పుట్టిన కాళోజీకే తెలుగు భాషపై అంతటి అభిమానముంటే తరతరాలుగా తెలుగు గడ్డపైనే పుట్టిగిడుతున్న మనందరికీ ఇంకెంతటి భాషాభిమానముండాలి? ఆలోచించండి.

పరాయి భాషలను నేర్చుకోండి, గౌరవించండి; కాని తెలుగువాళ్ళం మనలో మనం తేనెలొలికే తెలుగులోనే మాట్లాడుకుందాం. మాతృభాషను మరిస్తే కన్నతల్లిని మరచినట్లే!

మనలో ఈ భాషా చైతన్యం లోపించినందునే అప్పుడప్పుడూ ప్రాంతీయవాద రక్కసి జూలు విదలుస్తున్నది. దానిని శాశ్వతంగా మట్టుబెట్టి ఎందరో మహానుభావుల త్యాగఫలితంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భౌగోళిక సమగ్రతను కాపాడుకోవాలి. రాష్ట్రం వెలుపల తమిళనాడు, కర్ణాటక తదితర ప్రాంతాలలో విస్తరించివున్న తెలుగువారితో సాంస్కృతిక సమైక్యతను సాధించి, తెలుగు గౌరవాన్ని దశదిశలా చాటాలి. తెలుగు భాష, సంస్కృతుల పునర్వికాసాన్ని ఒక ఉద్యమంగా సాగించాలి.

**శ్రోతలారా !!**

ఈ సందర్భంగా మనం ఆధునిక యుగపు తెలుగు వైతాళికులనొకసారి స్మరించుకుందాం. ఎవరండీ ఈ వైతాళికులంటే? నిద్రాణమైన జాతిని మేల్కొలిపినవారు. తెలుగు జాతికి, తెలుగు భాషకు, తెలుగు సంస్కృతికి పూర్వవైభవం తిరిగి తీసుకురావడానికి కృషిచేసినవారు. వివిధ సాహిత్య ప్రక్రియలద్వారా తెలుగు భాషకు, తెలుగు జాతికి కొత్తరక్తం ఎక్కించి నూతనోత్తేజం తీసుకురావడానికి పట్టుదలతో పరిశ్రమించినవారు. అలాంటివారు –

కీర్తన : శ్రీరాగం - ఆదితాళం

పల్లవి : ఎందరో మహానుభావు - లందరికి వందనము
లెందరో

తెలుగు తల్లికి ముద్దుబిడ్డలన మాతృభాషకు సేవలు
జేసిన స్ఫూర్తిప్రదాత - లెందరో

తెలుగున అలతి పదంబుల మహాకావ్యముల
గూర్చి సత్కవులుగ వాసిగన్నవార - లెందరో

జాతి చరితమును తమ కృతులలోన తెలివిగ
పొదిగిన కవివరేణ్యు - లెందరో

జనుల భాషలో రచనలు చేసి వాడుక
తెలుగుకు పట్టంకట్టిన లేఖకు - లెందరో

భాషానియమం పక్కనబెట్టి జనంకోసమే కవనం
చేసిన కవికోకిల - లెందరో

పరోపకారమె పరమధర్మమని పదుగురి బాగుకు
కలంపట్టిన కవి పరపుష్టు - లెందరో

పీడితతాడిత జనావళికి తమ బాధలు
తీరే మార్గం చూపిన ప్రజాకవు - లెందరో

సమసమాజమే పరిష్కారమని సకలజనులకూ
క్రాంతి మార్గమును ఎరుకపరచగా
ఎలుగులెత్తిన కవి తామ్రచూడము - లెందరో

**మహాశయులారా !**

నవయుగ వైతాళికులైన కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, గిడుగు రామమూర్తి గారల మార్గంలోనే పయనించి తెలుగు జాతికి వన్నె తెచ్చిన శ్రీరంగం శ్రీనివాసరావనే మరో తెలుగు వైతాళికుని కథను మనమిప్పుడు చెప్పుకోబోతున్నాం.

బహుశా ఎవరీ శ్రీనివాసరావని మీరు అడగొచ్చు. అసలు పేరుకంటే కలంపేరుతోనే జగత్ప్రసిద్ధుడైన ఆయనే మన శ్రీశ్రీ! మహాకవి శ్రీశ్రీ!!

జనం సమస్యల సాధనకు పోరాటమే మార్గమని నమ్మిన ఆయన పీడితతాడిత జనావళిని తన గేయాలతో ఉత్తేజపరచి, వారిని పోరాడేందుకు ఉద్యుక్తపరచాడు.

తన జీవితకాలంలోనే 'మహాకవి' గా కొనియాడబడినవాడు, 'ఇరవయ్యవ శతాబ్దం నాది' అంటూ సగర్వంగా చాటినవాడు అయిన తెలుగుతేజం, 'శ్రీశ్రీ' గా ప్రసిద్ధుడైన శ్రీరంగం శ్రీనివాసరావు అంటే 'సిరి సిరి' – అలా పేరులోనే రెట్టింపు సిరిగల మన శ్రీశ్రీ జీవన సిరికథాక్రమంబెట్టిదనిన –

**శ్రీలు(జెలంగు కళింగసీమకే కంఠాభరణమౌ పక్కణంబు;**
**రేలు(బవలును సరంగు, యాత్రిక, మత్స్యాజీవ సందోహంబు;**
**పోలికకు లేదు దానికొక సరి ఉద్ది ఏల సందేహంబు ?**
**మేలుబంతిర కళలు విద్దెలకు నద్దియె విశాఖపట్టణంబు.**

ఆ ప్రకారంగా –

ఒకప్పుడు వేటయే జీవనాధారముగా కలిగిన మత్స్యకారుల పల్లె 'ఇంతింతై వటుడింతై' అన్నరీతిలో క్రమంగా మహానగరంగా రూపుదాల్చి, గొప్ప రేవుపట్టణంగా అభివృద్ధిచెంది, వాణిజ్య – పారిశ్రామిక రంగాల్లో మాత్రమేకాక, విద్య, వైద్య రంగాలలోనూ అగ్రగామియై, చతుష్షష్టి కళలకు కాణాచియై, తెలుగు సంస్కృతికి ఆయువుపట్టనదగినట్టి మహానగరంగా రూపుదాల్చిందయ్యా మన విశాఖపట్టణం !!

పట్టణం అంటే రేవు అని అర్థం. కాశీవెళ్ళే ఆంధ్రరాజొకరు అక్కడ కొంత కాలం ఆగి, అక్కడి సముద్రతీరంలో విశాఖునికి – అంటే కుమారస్వామికి – కట్టించిన దేవాలయం కారణంగా ఆ నగరానికి 'విశాఖ పట్టణం' అనే పేరు వచ్చింది.

మన విశాఖ పట్టణం 1930వ సంవత్సరంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం బెజవాడ నుండి అక్కడికి తరలించబడడంతో మరింత గొప్ప సాంస్కృతిక కేంద్రంగా విలసిల్లింది.

అబ్బూరి రామకృష్ణరావు, పురిపండా అప్పలస్వామి, మారేపల్లి రామచంద్రశాస్త్రి వగైరా ఎందరో మహానుభావులైన సాహితీవేత్తలు విశాఖలో సాహిత్య సృష్టిచేసి అఖండమైన కీర్తి ప్రతిష్ఠల నార్జించారు.

వారి ప్రభావంతో గొప్ప స్ఫూర్తిని పొంది అనంతరకాలంలో మన శ్రీనివాసరావు అభ్యుదయ సాహిత్యోద్యమానికి చిరునామాగా మారాడు. అభ్యుదయకవిగానూ, విప్లవకవిగానూ, మహాకవిగానూ రూపుదాల్చాడు.

**ఆ కథాక్రమంబెట్టిదనిన...........**

**ప్రదోషకాలే ఆంధ్రమాతా నామస్మరణే.....**

**ఆ ప్రకారంగా -**

విశాఖపట్టణం ఒక మహానగరంగా రూపుదిద్దుకుంటున్న సమయంలో 1910వ సంవత్సరంలో ఆకాశంలో ఓ వింతదృశ్యం ఆవిష్కరించబడింది. అదే 'హేలీ' తోకచుక్క ! సాధారణంగా ధూమకేతువు కనుపించిన సంవత్సరాన్ని జనం అశుభసూచకంగా భావిస్తారు. కాని ఆ సంవత్సరం బరంపురంలో సామూహిక వర్ణాంతర భోజనాలు జరిగాయి. (మనకు తెలిసినంతటిలో చరిత్రలో మొదటి సామూహిక వర్ణాంతర భోజనాలు పలనాడులో బ్రహ్మనాయడు 12వ శతాబ్దంలో నిర్వహించిన చాపకూటి సహపంక్తి భోజనాలు. ఇవి కుల వైషమ్యాలకు దారితీసి పల్నాటియుద్ధానికి కారణమయ్యాయి.) కాని, బరంపురంలో జరిగిన సామూహిక వర్ణాంతర భోజనాలు సామాజిక సంస్కరణ భావాల వ్యాప్తికి దారితీశాయి. అందుకే మహాకవి గురజాడ అప్పారావు గారు హేలీ తోకచుక్కను 'సంఘసంస్కరణ ప్రయాణపతాక' అని పేర్కొని దాన్ని గురించి భయపడాల్సిందేమీ లేదన్నాడు.

అదే 1910వ సంవత్సరం మరో విశేషం కూడా జరిగింది. ఆ సంవత్సరం ఏప్రిల్ 30వ తేదీన విశాఖపట్నంలోని ఓ మధ్యతరగతి బడిపంతులు కుటుంబంలో ఓ బాలుడు జన్మించాడు. అతడి తల్లిదండ్రులు

అప్పలకొండ, పూడిపెద్ది వేంకటరమణయ్య (శ్రీరంగంవారికి పెంపుడు వెళ్ళాడీయన). ఆ బిడ్డడికి శ్రీనివాసరావు అని నామకరణం చేశారు. శ్రీనివాసరావుకు ఏడాదిన్నర వయస్సులోనే తల్లి అప్పలకొండ మరణించింది. రమణయ్య గారు సుభద్రమ్మ అనే ఆవిడను రెండవ వివాహం చేసుకున్నారు. ఆ దంపతులిరువురూ శ్రీనివాసరావుకు తల్లిలేని లోటు తీర్చారు. అనంతరం కొంతకాలానికి సుభద్రమ్మగారు కూడా అకాలమరణం పాలయ్యారు.

ఉపాధ్యాయుడైన రమణయ్యగారిపై గిడుగు రామమూర్తి, గురజాడ అప్పారావుగారలు ప్రారంభించిన తెలుగు వాడుక భాషా ఉద్యమం ప్రభావం బాగా పడింది. ఆయన గొప్ప సాహిత్యాభిమాని అయిన కారణంగా శ్రీనివాసరావు బాల్యంలో చక్కటి సాహితీ వాతావరణంలో పెరిగాడు.

**పుదమి(అప్పలకొండ-వేంకట రమణయల పంటవై**

**వేద్క(సుభద్రాంబ గారాల పట్టివై**

**వెడ(ద కావ్యపఠనంబునాసక్తి(బూని**

**కడ(గి కౌమారముననె కబ్బములల్లితీవు.**

**ఎనిమిదేళ్ళ వయసుకే ఛందశ్శాస్త్రాలు చదివి**
**ఎవ్వరూ ఎదగలేని ఎత్తులకే ఎదిగి**
**ఏమి తెలియనప్పుడే నవలలు, కవితలు రాసి**
**ఎందరికో ఆదర్శం అయ్యావో మనీషి.**

ప్రాథమిక విద్యాభ్యాస దశలోనే అతడికి తెలుగు ఛందస్సుపై ఆసక్తి కలిగింది. 'సులక్షణ సారం' చదువుకుని చిన్నచిన్నగా కంద పద్యాలు రాయడం సాధన చేశాడు. తండ్రి స్నేహితుడైన శెట్టి మాస్టారి ప్రోద్బలంతో బాలనటుడిగా అనేక నాటకాలలో చిన్న చిన్న వేషాలు వేయడమే కాక, 'సావిత్రీ సత్యవంతుడు' అనే పేరుతో ఓ పద్యనాటకం రాశాడు. ఇనుమడించిన సాహిత్యాభిలాషతో

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2011**

* * *